నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
27 మార్చి 2024
పేజీలు 8




# రీసెర్చ్ @ ఐసర్



**దేశంలో రీసెర్చ్‌కు తగినంత ప్రాధాన్యం లేదన్నది అందిరికీ తెలిసినదే. ఈ లోటును తీర్చడానికి ఏర్పాటుచేసిన విశిష్ట విద్యాసంస్థలు ఐసర్. వీటిలో ఇంజినీరింగ్, మెడిసిన్ కోర్సులను అందిస్తున్నారు. ప్రారంభం నుంచే వినూత్న కరికులంతో పరిశోధ నాత్మకమైన కోర్సులను అందిస్తూ దేశానికి అవసరమైన శాస్త్రవేత్తల వేది కగా నిలుస్తున్నాయి ఈ విద్యాల యాలు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న ఐసర్‌లలో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా....**

## ఐఐఎస్ఈఆర్‌లో బీఎస్-ఎంఎస్ డిగ్రీ

- ఐఐఎస్ఈఆర్: సైన్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ రంగాలను మిళితం చేసి అత్యున్నత విద్యను అందించడానికి కేంద్రం ఐఐఎస్ఈఆర్‌లను ఏర్పాటు చేసింది. మొదట 2006లో కోల్‌కతా, పుణెలలో ప్రారంభించింది. ప్రస్తుతం దేశంలో ఏడు ఐసర్‌లు ఉన్నాయి.
- ఐసర్ క్యాంపస్‌లు: భోపాల్, బెర్హంపూర్, కోల్‌కతా, మొహాలీ, పుణె, తిరువనంతపురం, తిరుపతిల్లో ఈ సంస్థ క్యాంపస్‌లు ఉన్నాయి.
- ఆఫర్ చేస్తున్న కోర్సులు: బీఎస్, బీఎస్-ఎంఎస్ డ్యూయల్ డిగ్రీ.
- బీఎస్ డిగ్రీ- ఇంజినీరింగ్ సైన్సెస్, ఎకనామిక్స్ కోర్సులను కేవలం భోపాల్ క్యాంపస్ మాత్రమే అందిస్తుంది. ఇది నాలుగేండ్ల కోర్సు.
- బీఎస్-ఎంఎస్ డిగ్రీ ఐదేండ్ల డిగ్రీ కోర్సు.
- దీనిలో బయలాజికల్ సైన్సెస్, కెమికల్ సైన్సెస్, ఎర్త్ అండ్ క్లైమెట్ సైన్సెస్/ఎర్త్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, ఎకనామిక్ సైన్సెస్, ఇంజినీరింగ్ సైన్సెస్, జియోలాజికల్ సైన్సెస్, ఇంటిగ్రేటెడ్ అండ్ ఇంటర్ డిసిప్లినరీ సైన్సెస్, మ్యాథమెటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్

**నోట్:** ఈ కోర్సులు పూర్తి రెసిడెన్షియల్ ఫుల్‌టైం కోర్సులు.

- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో 2022/ 2023 లేదా 2024లో ఇంటర్ (సైన్స్ స్ట్రీమ్)ఉత్తీర్ణులు. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులు అయితే 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి.

**ప్రవేశాలు కల్పించే విధానం**

- ఐసర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఐఏటీ)-2024 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.
- ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్.
- బయాలజీ, కెమిస్ట్రీ, మ్యాథ్స్, ఫిజిక్స్ నుంచి పదిహేను ప్రశ్నల చొప్పున మొత్తం 60 ప్రశ్నలు ఇస్తారు.
- పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు (180 నిమిషాలు), మొత్తం మార్కులు 240.
- ప్రతి సరైన జవాబుకు నాలుగు మార్కులు.
- ప్రతి తప్పు జవాబుకు 1 మార్కు కోత విధిస్తారు.

**రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు**

- హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, వరంగల్.

**బీఎస్-ఎంఎస్ డ్యూయల్ డిగ్రీ సీట్ల వివరాలు**

| ఐసర్ క్యాంపస్ | సీట్ల సంఖ్య |
|---|---|
| బెర్హంపూర్ | 180 |
| భోపాల్ | 255 |
| కోల్‌కతా | 250 |
| మొహాలీ | 250 |
| పుణె | 288 |
| తిరుపతి | 275 |
| తిరువనంతపురం | 320 |
| మొత్తం సీట్లు | 1818 |

బీఎస్ డిగ్రీ సీట్ల సంఖ్య -115
బీఎస్ (ఇంజినీరింగ్)- 84
బీఎస్ (ఎకనామిక్స్ సైన్సెస్)-31

**ముఖ్యతేదీలు**

- **దరఖాస్తు:** ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం
- **చివరితేదీ:** మే 13
- **దరఖాస్తు సవరణ తేదీలు:** మే 16- 17
- **హాల్‌టికెట్ల విడుదల:** జూన్ 1
- **ఐఏటీ తేదీ:** జూన్ 9
- **వెబ్‌సైట్:** https://iiseradmission.in/admission

కేశవపంతుల వేంకటేశ్వర శర్మ